స్వరాజ్యధికారి శ్రేష్ఠ ఆత్మలే కదా! నేనెవరు? అనేది మొదట మంచిగా తెలుసుకున్నారు కదా నేనెవరు అనే బిరుదుల మాల ఎంత పెద్దది స్మృతి చేస్తూ వెళ్ళండి మరియు ఒకొక్క మణిని త్రిప్పుడూ వెళ్ళండి. ఎంత సంతోషం ఉంటుంది. మీ మాలను స్మృతిలోకి తీసుకురండి ఎంత నషా ఉంటుంది. అటువంటి నషా ఉంటుందా? డబల్ విదేశీయులకి డబల్ నషా ఉంటుంది కదా. అవినాశి నషా కదా. ఈ నషాని ఎవరైనా తక్కువ చేయగలరా సర్వశక్తివంతుడి ముందు ఏ శక్తి పని చేస్తుంది. సోమరితనం అనే గాఢ నిద్రలోకి వెళ్ళిపోతే మీ అధికారం అనే తాళం చెవి మాయ దొంగిలించేస్తుంది. కొంతమంది వాళ్ళకి తెలియకుండానే నిద్రలోకి వెళ్ళిపోతున్నారు. ఈ సోమరితనం యొక్క నిద్ర అప్పుడప్పుడూ మోసం కూడా చేస్తుంది. మరలా అనుభవం చెప్తున్నారు. నేను నిద్రపోలేదు మేల్కొని ఉన్నారు కానీ దొంగతనం జరిగిపోతుంది అది తెలియటం లేదు అని. జాగృతి జ్యోతులు సర్వశక్తివంతుల ముందు ఏ శక్తి ఉండదు, కదపలేదు. అటువంటి రాజ్యాధికారులేనా. మంచిది.

ఈరోజు కలయిక య్యొక్క సభలోకి వచ్చారు. ఎలాగైతే పిల్లలు తాము కలుసుకునే సమయం వరకు నేచి ఉంటారు. అలాగే బాబా కూడా పిల్లలతో కలుసుకోవటానికి ఆహ్వానం చేస్తారు. బాబాకి అన్నింటికంటే ప్రియాతి ప్రియమైన పని ఏమిటంటే పిల్లలని కలుసుకోవటం. వారిని అలంకరించి పాలించి, సమానంగా చేసి విశ్వం ముందు నిమిత్తంగా చేయటం ఇదే పని. దీనిలోనే బిజీగా ఉంటున్నారు. విజ్ఞానం వారికి ప్రేరణ ఇస్తారు అది కూడా పిల్లల కోసమే. భక్తులకి భావన య్యొక్క ఫలం ఇస్తారు కానీ పిల్లలనే ముందుంచుతారు. బిందువుని అయితే తెలుసుకోలేరు కదా దేవీదేవతలే తెలుసు. భక్తుల ముందు కూడా పిల్లలనే ప్రత్యక్షం చేస్తారు. అందరినీ ముక్తిలోకి తీసుకువెళ్ళిపోయేది కూడా పిల్లలైన మీకు సుఖ,శాంతిమయ రాజ్యం ఇవ్వటం కోసం. మంచిది.

ఈవిధంగా సదా స్వరాజ్య అధికారులకి, సదా కదలని అఖండ, అచంచలస్థితిలో ఉండే వారికి, సదా నషాలో అవినాశిగా ఉండేవారికి, డబల్ రాజ్యాధికారులకి బాప్‌దాదా య్యొక్క నయనాలలో నిండి ఉండే కంటిరత్నాలకు బాప్‌దాదా య్యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## జనవరి 18 స్మృతి దివసం య్యొక్క గొప్పతనం ....... 18-1-84

మనోభిరాముడైన శివబాబా తన మనోహరమైన పిల్లలతో మాట్లాడుచున్నారు :-

ఈరోజు మధువనం య్యొక్క బాబా మధువనంలో పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు.

1. ఈ రోజు అమృతవేళ నుండి స్నేహి పిల్లల స్నేహం య్యొక్క పాట, సమానపిల్లల కలయిక య్యొక్క పాట, సంపర్కంలో ఉండే పిల్లల ఉత్సాహంలోకి వచ్చే ఉత్సాహంతో నిండిన ధ్వని, బంధనాలలో ఉండే పిల్లల స్నేహంతో నిండిన మధురమైన నిందలు, కొంతమంది పిల్లల స్నేహమనే పుష్పాలు బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి.దేశ,విదేశీ పిల్లల సమర్ధసంకల్పాల య్యొక్క శ్రేష్ఠ ప్రతిజ్ఞలు అన్నీ బాప్‌దాదాకి సమీపంగా చేరుకున్నాయి. బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహం య్యొక్క సంకల్పాలకు మరియు సమర్ధసంకల్పాలకు జవాబు ఇస్తున్నారు.సదా బాప్‌దాదా య్యొక్క స్నేహిభవ, సదా సమర్ధ,సమాన భవ, సదా ఉత్సాహ, ఉల్లాసాలతో సమీపభవ, సంలగ్నత య్యొక్క

Created by Universal Document Converter

అగ్ని ద్వారా బంధనముక్త, స్వతంత్ర ఆత్మభవ అని.పిల్లలకు బంధన్ముక్తులుగా అయ్యే రోజు రానే వచ్చింది. పిల్లల సత్యమైన, స్నేహమనే మనస్సు యొక్క ధ్వని కుంభకర్ణులైన ఆత్మలను తప్పక మేల్కొల్పుతుంది. ఈ బంధన వేసేవారే స్వయం ప్రభు యొక్క బంధనలో బంధించబడతారు. బాప్‌దాదా విశేషంగా బంధనాలలో ఉండే పిల్లలకు శుభమైన రోజు వచ్చే మాట ఇస్తున్నారు ఎందుకంటే

2. ఈ విశేషమైన రోజున విశేషంగా స్నేహమనే ముత్యాలు బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటున్నాయి. ఈ స్నేహముత్యాలే శ్రేష్టమైన వజ్రాలుగా తయారుచేస్తున్నాయి.

3. ఈరోజు సమర్ధదినోత్సవం.

4. ఈరోజు సమాన పిల్లలకు తతత్వం యొక్క వరదానం ఇచ్చే రోజు.

5. ఈరోజు బాప్‌దాదా శక్తిసేనకు సర్వశక్తులు అర్పణ చేస్తున్నారు మరియు ఆత్మికశక్తిని ఇస్తున్నారు.

6. ఈరోజు బాబా వెన్నెముకగా అయ్యి పిల్లలను విశ్వమనే మైదానంలో ముందు పెట్టే రోజు. బాబా గుప్తంగా ఉంటారు మరియు పిల్లలు ప్రత్యక్షం అవుతారు.

7. ఈరోజు బ్రహ్మాబాబా కర్మాతీతంగా అయిన రోజు.

8. తీవ్రగతితో విశ్వకళ్యాణం,విశ్వపరిక్రమణ యొక్క కార్యం ప్రారంభమయిన రోజు.

9. ఈరోజు పిల్లల యొక్క దర్పణం ద్వారా బాప్‌దాదా ప్రఖ్యాతి అయ్యే రోజు.

10. జగత్తులో పిల్లలందరికీ జగత్‌పిత యొక్క పరిచయం ఇచ్చే రోజు.

11. పిల్లలందరికీ స్థితి యొక్క, జ్ఞానం యొక్క, శక్తి యొక్క స్థంభంగా అంటే స్థంభం సమానంగా అచంచలంగా మరియు అఢోల్‌గా అయ్యే ప్రేరణ ఇచ్చే రోజు. బాబాకి స్మతిచిహ్నం శాంతిస్థంభం. ఇక్కడైతే స్థూలమైన శాంతిస్థంభాన్ని తయారుచేసారు కానీ చైతన్యంగా పిల్లలందరు బాబా స్మృతిలో ఉండే స్మృతి స్థంభాలు. బాప్‌దాదా చైతన్య స్థంభాలైన పిల్లల పరిక్రమణ చేస్తున్నారు. ఎలా అయితే మీరు శాంతిస్థంభం వద్ద నిలబడతారో అదేవిధంగా బాప్‌దాదా స్మృతిలో ఉండే స్థంభాలైన మీ అందరి ముందు నిలబడతారు.

12. ఈరోజు విశేషంగా బాబా గదిలోకి వెళ్తున్నారు అలాగే బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డ యొక్క మనస్సు యొక్క గదిలోకి వెళ్ళి పిల్లలతో మనస్సు యొక్క విషయాలు మాట్లాడుతున్నారు. మరియు మనోభిరాముడు మరియు మనోహరమైన పిల్లల స్మృతిచిహ్నం. మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా విశేషంగా కలుసుకుంటున్నారు.బాప్‌దాదా కూడా మనోహరమైన పిల్లల రకరకాలైన పాటలను వింటూ ఉంటారు.కొంతమంది స్నేహమనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది శక్తి అనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది ఆనందమనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది ప్రేమ అనే తాళంతో పాడుతున్నారు. రకరకాలైన తాళాలతో పాటలను వింటున్నారు. బాప్‌దాదా కూడా మీ అందరితో కలిసి చక్రం తిరుగుతూ ఉంటారు. కనుక ఈరోజు యొక్క గొప్పతనం అర్థమైందా!

14. ఈరోజు కేవలం స్మృతిదినోత్సవమే కాదు, స్మృతిదినోత్సవం నుండి సమర్ధ దినోత్సవం.

15. ఈరోజు వియోగం లేదా వైరాగ్యం యొక్క రోజు కాదు కానీ సేవాబాధ్యత యొక్క మహోత్సవం యొక్క రోజు.

Created by Universal Document Converter

16. సమర్థత అనే స్మృతి యొక్క తిలకం పెట్టుకునే రోజు.
17. పిల్లలు ముందు, వెనుక తండ్రి అనే ఈ సంకల్పం సాకారం అయ్యే రోజు.
18. ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా డబల్‌విదేశీ పిల్లలను, బాబా యొక్క సంకల్పం మరియు ఆహ్వానానికి సాకారరూపం ఇచ్చే స్నేహి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. స్నేహం ద్వారా బాబా దగ్గరికి ఎలా చేరుకున్నారు! బ్రహ్మాబాబా యొక్క ఆహ్వానానికి ప్రత్యక్షఫల స్వరూపంగా, ఇలా సర్వశక్తుల రసంతో నిండిన శ్రేష్ఠఫలాలను చూసి బాబా పిల్లలకు విశేషంగా అభినందనలు మరియు వరదానం ఇస్తున్నారు.సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందుతూ ఉండండి. ఎలా అయితే పిల్లలు ప్రతి అడుగులో బాబా యొక్క అద్భుతం అనే పాట పాడుతున్నారో అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల అద్భుతం అని అంటున్నారు. దూరదేశీ, దూరధర్మం వారైనా కానీ ఎంత సమీపంగా వచ్చారు! ఆబూలో సమీపంగా ఉండేవారు దూరం అయిపోయారు. సాగరం ఒడ్డున ఉండేవారు దాహంతో ఉండిపోయారు కానీ డబల్‌విదేశీ పిల్లలు ఇతరుల దాహాన్ని తీర్చే జ్ఞానగంగలుగా అయిపోయారు.పిల్లల అద్భుతం కదా! అందువలనే ఇటువంటి అదృష్టవంతమైన పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. మీరందరూ కూడా డబల్ సంతోషంగా ఉన్నారు కదా! మంచిది. ఈవిధంగా సమానంగా అవ్వాలనే శ్రేష్టసంకల్పధారులకు, సర్వశక్తుల యొక్క అర్పణ ద్వారా ఆత్మికశక్తిలో ఉండేవారికి, సదా మనోభిరాముని యొక్క మనోహరపిల్లలుగా అయ్యి రకరకాలైన పాటలను వినిపించేవారికి, సదా స్థంభం సమానంగా అచంచలంగా మరియు అఢోల్‌గా ఉండే వారికి, సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందేవారికి, సదా మధురకలయికను జరుపుకునే దేశ, విదేశాల యొక్క అన్ని రకాలైన పిల్లలకు పుష్పాల వర్షంతో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మహాదానిగా అవ్వండి - వరదానిగా అవ్వండి ...... 20-1-84

ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారుచేసే సర్వసమర్థ బాప్‌దాదా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క పవిత్రత యొక్క వ్యక్తిత్వం, ఆత్మిక స్వరూపం యొక్క రీవి, సర్వ ప్రాప్తి స్వరూపం యొక్క రాయల్టీని చూస్తున్నారు. పిల్లలందరూ పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో మెరుస్తున్న ప్రకాశ కిరీటధారులను చూస్తున్నారు. ఒకవైపు సర్వప్రాప్తి స్వరూప పిల్లల సంగఠన చూస్తున్నారు. రెండవ వైపు విశ్వంలోని అప్రాప్తి ఆత్మలు సదా అల్పకాలిక ప్రాప్తి పొందుతున్నా కానీ ప్రాప్తి స్వరూపులుకాదు. సంతుష్టత లేదు. సదా ఏదో ఒకటి పొందాలి అనే కోరిక ఉంటుంది. సదా ఇది కావాలి, అది కావాలి అనే దానిలో ఉంటారు. దాని వెనుక పరుగెడుతూ ఉంటారు. దప్పిక గలవారిగా అయ్యి తనువు ద్వారా, మనస్సు ద్వారా, ధనం ద్వారా, జనం ద్వారా, ఏదో ఒకటి పొందాలి అనే కోరికతో భ్రమిస్తున్నారు. విశేషంగా మూడు విషయాలపై కోరిక ఉంచుకుని అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. 1. శక్తి కావాలి - తనువు యొక్క, ధనం యొక్క, పదవి యొక్క, బుద్ధి యొక్క శక్తి కావాలి అని. 2. భక్తి కావాలి - రెండు సెకనులు సత్యమైన హృదయంతో భక్తి చేయాలి అని భక్తి యొక్క కోరిక కూడా భక్తాత్మలు ఉంచుకుంటారు.


Created by Universal Document Converter